

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 5 జనవరి 2026 పేజీలు 8


# చిత్తశుద్ధి ఉంటే కృష్ణా నీళ్ల అంశంపై చర్చించాలి

## పాలమూరు కు రేవంత్ చేస్తున్న అన్యాయాన్ని ప్రజలు క్షమించరు

**జగదీశ్ రెడ్డి అనుచరులు భూ కబ్జాలు ఆపాలి**

**ప్రతిపక్షం అంటే కేవలం ఒక పార్టీ కాదు.. అది ప్రజల గొంతుక..**

**చట్టసభల్లో మాట్లాడే అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదు**

**జగదీశ్ రెడ్డి అనుచరులు భూ కబ్జాలు ఆపాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత**



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కృష్ణా నది నీళ్ల అంశంపై చర్చించాలని. .పాలమూరు-రంగారెడ్డి విషయంలో అసెంబ్లీలో ప్రభుత్వం అడ్డగోలు అబద్దాలు చెప్పిందని తెలంగాణ జాగృతి అధ్యక్షరాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాటాడారు. ఆల్మట్టి ఎత్తు పెంపు, అప్పర్ భద్రత కు జాతీయ హోదాను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి, నారాయణ్ పేట్ -కొడంగల్ కు 77.5 టీఎంసీ లు కేటాయిస్తే 40 టీఎంసీలకే ఎందుకు అంగీకరించారో చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు ప్రజలకు రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలు క్షమించరన్నారు. హరీష్ రావు ను తిడితే సభను వాయిదా వేసుకొని వెళ్లిపోవటం బీఆర్ఎస్ డ్రామానే అన్నారు. బీఆర్ఎస్ బైకాట్ హరీష్ రావు నిర్ణయమా? బీఆర్ఎస్ పెద్దల నిర్ణయమా? అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ నిర్ణయమైతే చరిత్రలో క్షమించరాని తప్పు చేసినట్లేన్నారు. అసెంబ్లీ మాట్లాడే అవకాశం వదిలి...బయట సభలు పెట్టి ప్రజలకు వివరిస్తారాని తెలిపారు. తెలంగాణకు 3 శాతం నీళ్ల వాటా తగ్గించే ఒప్పందంపై హరీష్ రావు సంతకం చేశారా?లేదా?అన్నారు. జూరాల నుంచి శ్రీశైలం కు ఇన్ టేక్ పాయింట్ ను ఎందుకు మార్చారో సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ ను టెర్రరిస్ట్ తో పోల్చితే నేనే రియాక్ట్ అయ్యా.. బీఆర్ఎస్ నుంచి ఎవరు స్పందించ లేదన్నారు. సూర్యాపేట్ లో జగదీష్ రెడ్డి అనుచరులు గుడులను, చెరువులను కూడా వదలలేదని మండిపడ్డారు. హరీష్ రావు, జగదీష్ రెడ్డి పై నాకు వ్యక్తిగతంగా (మొదటి పేజీ తరువాయి)

## ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:**ఓటరు జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ల వివరాలు కీలకమని, ఎన్నికల నిర్వహణకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.ఆదివారం భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లను అదనపు కలెక్టర్ సందర్శించి 2వసాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కార్యాలయంకు విచ్చేసి, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును పరిశీలించారు, డ్రాఫ్ట్ఓటర్ లిస్టులోఏమైనా మార్పులు చేర్పుల కొరకు ఫిర్యాదులు అందితే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రజలకు ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరములు, ఫిర్యాదులు ఉన్న యెడల అట్టి అర్జీలను స్వీకరించుటకు గాను కార్యాలయములో ఏర్పాటు చేయ బడిన ప్రత్యేక కౌంటర్ ను సందర్శించి వివరములు అడిగి తెలుసు కున్నారు. ఈ విధముగా వచ్చినటువంటి అభ్యంతరములను ఏరోజుకారోజు విచారణ నిర్వహించి పరిష్కరించగలరని సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. రాబోయే ఎన్నికలకు కూడా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అన్నింటినిముందస్తుగా సమకూర్చుకోగలరని దిశానిర్దేశం చేయడం జరిగినది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మ నరసింహ స్వామి వారిని ఆదివారం రోజు కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పి వి శ్రీనివాస రావు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ స్వాగతం పలికారు. వేద మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి అక్షంతలు అందజేయగా అనంతరము అధికారులు శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం, ఫోటో అందజేసినారు.

## లక్ష్మీ నరసింహస్వామి అలంకారంలో భక్తులకు దర్శనం





**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు ఘనంగా ముగిశాయి. డిసెంబర్ 30వ తేదీన ప్రారంభమైన అధ్యయనోత్సవాలను ఆది నూత్తాందాది చాత్మార తో ఉత్సవాలకు పరిసమాప్తి ఆలయ అర్చకులు పలికారు. ఆరు రోజుల పాటు ఉదయం, సాయంత్రం వివిధ అలంకార సేవలో భక్తులకు దర్శనమిచ్చిన యాదగిరిశుడు చివరి రోజు అధ్యయనోత్సవాల్లో భాగంగా లక్ష్మనరసింహ స్వామి అలంకరణలో ఆలయ తీరు మాడ వీధుల్లో సేవపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని నరసింహ స్వామి అలంకారంలో నయన మనోహరంగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల హోరు నడుమ,వేదపండితుల వేదపారాయణాలు దివ్య ప్రబంధ పారాయణల మధ్య ప్రత్యేక పూజలతో స్వామివారి చివరిరోజు అధ్యయనోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి అవతార విశిష్టతను తెలిపారు. అధ్యయనోత్సవాలు జరిగే ఆరు రోజులు నిత్యా,శాశ్వత కల్యాణం,బ్రహ్మోత్సవం, సుదర్శన నరసింహ హోమం,జోడు సేవలు రద్దు చేసిన ఆలయ అధికారులు రేపటి నుండి పునఃప్రారంభించనున్నారు.ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన.40,81,041/- ఆదాయం వచ్చినదని ఆలయ అధికారులు తెలిపారు.

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కృష్ణా నీళ్ల అంశంపై చర్చించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి కోపం లేదన్నారు. అడ్డగోలుగా అవినీతి చేసిన వారిపై నేను మాట్లాడుతూనే ఉంటాను అన్నారు. నిన్న అసెంబ్లీలో విచిత్ర పరిణామాలు జరిగాయని. .అసలు సెషన్ లో మొత్తం ప్రతిపక్షమే లేకుండా సభ జరిగిందన్నారు. దీంతో పాలకపక్షం అడ్డగోలుగా అబద్దాలు చెప్పిందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు ఇష్టానుసారం ప్రసంగం కొనసాగించారన్నారు. అసలు ఆల్మట్టి ఎత్తు పెంపు పై ఎందుకు మాట్లాడలేదు. కృష్ణా నది నీళ్లపై ఎందుకు చర్చించలేదన్నారు. బీఆర్ఎస్ ను తిట్టి పొలిటికల్ గా ప్రయోజనం పొందేందుకు చర్చ జరిగినట్లు ఉందని విమర్శిం చారు. నిజంగా పాలమూరు జిల్లాపై ఈ ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉందా? ..జాతీయ హోదానే ఇవ్వమని చెప్పిన కేంద్రం...కర్ణాటక ఎన్నికల కోసం అప్పర్ భద్రటకు ఆ హోదా ఇచ్చింది. దీని కారణంగా తుంగభద్రకు రావాల్సిన నీళ్లను వాళ్లు ఆపుకున్నారని తెలిపారు. సభలో కాంగ్రెస్ ది ఒక డ్రామా అయితే బీఆర్ఎస్ ది మరొక డ్రామా అన్నారు. సభలో మూసీ, జీహెచ్ ఎంసీ కి సంబంధించిన డివిజన్లపై చర్చ జరిగితే ప్రతిపక్షం లేకపోవడం పై మండిపడ్డారు. కేవలం హరీష్ రావు ను అంటే బాయ్ కాట్ చేస్తారా? కేసీఆర్ ను తిట్టినప్పుడు ఈ గుంటనక్క అలాగే వ్యవహరించిందా? ప్రతిపక్షం అంటే ఒక పార్టీ మాత్రమే కాదు ప్రజల గొంతుక అన్నారు. ఏదైనా అంశంపై వ్యతిరేకత ఉంటే ఆ అంశంపై మాత్రమే బాయ్ కాట్ చేయాలి. మేము పార్లమెంట్ లో ఉన్నప్పుడు కూడా అంశాలను బట్టి వ్యతిరేకత చెప్పే వాళ్లం అన్నారు. మళ్లీ వేరే అంశానికి సంబంధించి చర్చ జరిగినప్పుడు వచ్చి మాట్లాడే వాళ్లం. నిన్న జీహెచ్ఎంసీ ని 300 డివిజన్ చేసే బిల్లు పెట్టారు. అది అవసరం లేదా? హరీష్ రావు ను తిట్టారు కనుక వాయిదా వేసుకొని పోయారని అన్నారు. బాయ్ కాట్ నిర్ణయం కచ్చితంగా హరీష్ రావు దే అని నేను బలంగా నమ్ముతున్నా. ఒక వేళ కేసీఆర్ గానీ కేటీఆర్ గానీ తీసుకొని ఉంటే అది శ్రేయస్కరమైన పద్ధతి కాదన్నారు. కృష్ణా నది నీళ్లపై సభలు పెడతామంటున్నారు. చట్ట సభలో వచ్చిన అవకాశాన్ని వదులుకోవటం సరికాదన్నారు. ప్రజలు ఏమనుకున్న సరే బీఆర్ఎస్ లో తోక కుక్కను ఊపే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రతిపక్షం లేకపోవటంతో కాంగ్రెస్ వాళ్లు ఇష్టమొచ్చినట్లు అబద్దాలు చెప్పారు. బీఆర్ఎస్ ఉండి ఉంటే ఆ అబద్దాలను అడ్డుకునే అవకాశం ఉండేది కదా? హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారంట? అంతకుముందు ఆయనను నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా?తెలంగాణకు 3 శాతం నీటి వాటా తగ్గించే ఒప్పందానికి సంతకం చేసింది మీరు కాదా?ఇప్పటికే కట్టిన ప్రాజెక్ట్ లపై తెలంగాణకు 37 శాతం, ఆంధ్రాకు 63 శాతం వాటా ఉండేది. కానీ కాళేశ్వర రావు అని పిలిపించుకున్న హరీష్ రావు గారు మనకు 34 శాతం నీళ్ల వాటాకే అంగీకరిస్తూ సంతకం చేశారు. ఇది నిజమా? కాదా? చెప్పాలి. విజ్ఞతకే వదిలేస్తున్నా అంటే ప్రజలు గమనిస్తారు. .హరీష్ రావు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అంటేనే ఆయనకు రేవంత్ తో మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు ఉంటాయన్నారు. కేసీఆర్ని కసబ్ తో పోల్చితే నేను మాత్రమే రియాక్ట్ అయ్యాను. కేసీఆర్ లేకుండా తెలంగాణ లేదు. అలాంటి వ్యక్తిని టెర్రరిస్ట్ తో పోల్చుతారా?రాజకీయంగా హుందాగా విమర్శలు చేయాలని భావించే వ్యక్తిని నేను. కేసీఆర్ని ఉరి తీయాలని రేవంత్ రెడ్డి అంటున్నాడు. మరి కృష్ణానది లో నష్టం చేస్తున్న దానికి ఆయనను రెండుసార్లు ఉరి తీయాలి. కేసీఆర్ని అలా విమర్శించటం దేశద్రోహమే అవుతుంది. కేసీఆర్ని అలా విమర్శిస్తే బీఆర్ఎస్ నుంచి ఎవరు మాట్లాడలేదు. వాళ్ల ఎజెండాలు వాళ్లకు ఉన్నాయి. అందుకే వాళ్లు లోపల, నేను బయట ఉన్నాన్నారు. ఇక సూర్యాపేట జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా అర్వపల్లి కేజీబీవీ వెళ్లాం. అక్కడ దోమలు, కోతుల బెడద తో తీవ్ర సమస్యలు ఉన్నాయి. ఆడపిల్లలే కాదా అని చులకనగా చూస్తే చరిత్ర మార్చేస్తారని హెచ్చరిస్తున్నా. వెంటనే ఈ స్కూల్ లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కూడా నేను కలెక్టర్ ని డిమాండ్ చేస్తున్నా. ఎస్సారెస్పీ కాల్వ దగ్గర చూసిన కాల్వలు మెయింటెనెన్స్ లేకుండా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో అన్ లైన్డ్ కెనాల్స్ తో మనకు అన్యాయం చేశారు. తెలంగాణ వచ్చాక మనం సరిచేసుకుంది ఏమీ లేదు. కనీసం మెయింటెనెన్స్ కు రూపాయి కూడా ఇవ్వలేదు. ఆపరేషన్స్ అండే మెయింటెనెన్స్ విభాగానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పైసా నిధులు ఇవ్వలేదు. రుద్రమ చెరువును 5 టీఎంసీల రిజర్వాయర్ చేస్తామని బీఆర్ఎస్ మాట ఇచ్చింది. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మాట ఇచ్చింది. కానీ చేయలేదు. వెంటనే రుద్రమ చెరువును 5 టీఎంసీల రిజర్వాయర్ గా మార్చాలి. తుంగతుర్తి లో 100 పడకల హాస్పిటల్ పూర్తి కాలేదు. ఉన్న 30 పడకల హాస్పిటల్ ను కూల్చేసి 12 బెడ్స్ చేశారు. విచిత్రంగా గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే, ఈ ప్రభుత్వం ఎమ్మెల్యేలు రెండుసార్లు శంకుస్థాపన చేశారు. కానీ పనులు పూర్తి కాలేదు. బిల్లులు రాకపోవటంతో పనులు చేయలేదని కాంట్రాక్టర్ చెబుతున్నాడు.ఆయనకు జిల్లాలో మూడు హాస్పిటల్స్ నిర్మాణం టెండర్ వస్తే ఒకటి తర్వాత ఒకటి కడతామంటున్నారు. అగ్రిమెంట్ లో ఉన్న సమయం దాటిపోయింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ అంశాన్ని కలెక్టర్ పరిశీలించాలి. గుండ్ల సింగారం లో బ్రిడ్జి పరిస్థితి దారుణంగా ఉంది. దాని స్థానంలో కొత్తది నిర్మించాలి. తుంగతుర్తి, సూర్యాపేట్ లో 20 రోజులుగా మిషన్ భగీరథ మంచి నీళ్లు వస్తలేవు. త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరించాలి. గత ప్రభుత్వంలోనే ఇసుక బుక్కారు. ఇప్పుడు ఉన్న వాళ్లు కూడా ఇసుక బుక్కుతున్నారు. కానీ దాని కారణంగా బ్రిడ్జిల కూలే పరిస్థితి వస్తుంది. ఇసుక విషయంలో ఏ ప్రభుత్వం వచ్చిన సరే మ్యాచ్ ఫిక్సింగ్ తో దోపిడీ చేస్తున్నారు. తుంగతుర్తి ని మున్సిపాలిటీ చేయలేదు. ఎందుకు చేస్తలేరని ప్రజలు అడుగుతున్నారు. సూర్యాపేట్ లో ఇంటిగ్రేటేడ్ మార్కెట్ ను ఊరిలో కట్టాల్సి ఉండగా ఊరి బయట కట్టారు. టౌన్ లో రోడ్ వెడల్పు కోసం నోటీసులు ఇచ్చిన మూడు రోజుల్లో 300 వందల షాప్ లు కూల్చేశారు. 8 ఏళ్లుగా వారికి పరిహారం ఇవ్వలేదు.కేసు వేసిన వాళ్లను భయపెడుతున్నారు. కలెక్టర్ ఇన్వాల్వ్ అయ్యి ఆ 3 వందల షాప్ ల వారికి పరిహారం ఇప్పించాలి. ఇంటిగ్రేటేడ్ వెజ్- నాజ్ వెజ్ మార్కెట్ 50 కోట్లో, 36 కోట్లతోనే కట్టారు అంటున్నారు. కానీ అక్కడ ఉన్న సమస్యలతో అది అందుబాటులోకి రాలేదు. జగదీష్ రెడ్డి మంత్రి గా ఉన్న సూర్యాపేట్ పరిస్థితి మారలేదన్నారు.సూర్యాపేట మెడికల్ కాలేజ్ లో 300 మంది ప్రొఫెసర్లకు గాను 150 మంది మాత్రమే ఉన్నారు. ఇక చీదేళ్ల గ్రామాన్ని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దత్తత తీసుకున్నారంట. అక్కడి ఆరు కిలోమీటర్ల రోడ్డు పై ప్రయాణించాలంటే 60 కిలోమీటర్లు ప్రయాణించినంత సమయం పడుతోంది. రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా గుంతలతో నిండి ఉంది. వెంటనే రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్నా. హుజుర్ నగర్ లో కూడా 14 ఏళ్ల కింద ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి ఉన్న సమయంలో కట్టిన 2 వేల ఇళ్లు ఎవరికీ ఇవ్వలేదు. ఇప్పటికైనా వాటిని అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా. కృష్ణానది మట్టంపల్లి వద్ద ఓ ఫార్మా కంపెనీ వాడు మొత్తం వేస్టేజ్ పడేశాడు. దీంతో వంద గ్రామాలకు నీళ్లు ఇవ్వలేదు. కానీ ఆ వేస్టేజ్ పడేసిన ఫార్మా కంపెనీని గుర్తించలేదు. నిఘా వ్యవస్థ, పోలీసులు ఏం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నిస్తున్నానన్నారు. హుజుర్ నగర్, కోదాడ నియోజకవర్గాల్లో 54 లిఫ్ట్ లు ఉంటే 17 లిఫ్ట్ ల పాక్షికంగా, 21 లిఫ్ట్ లు పూర్తిగా పనిచేస్తలేవు.వీటన్నింటిని కాదని గతంలో బీఆర్ఎస్ 1450 కోట్లతో మెగా లిఫ్ట్ ప్రాజెక్ట్ ను ప్రతిపాదించింది. అప్పుడు దాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యతిరేకించారు. కానీ ఇప్పుడు 500 కోట్లు పెంచి వేగంగా ఆ లిఫ్ట్ పనులను చేస్తున్నారు. మూడేళ్లలో ఏమీ మారిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఈ లిఫ్ట్ పనులను చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. లిఫ్ట్ ల రిపేర్ కు డబ్బులు ఇస్తారా? అదే విధంగా మెగా లిఫ్ట్ లో మీ వాటా ఎంతో చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు హౌసింగ్ మినిస్టర్ గా ఉన్నప్పుడే 13 వేల ఎకరాల సున్నపు గనులు పోయాయి.పులిచింతల ప్రాజెక్ట్ ద్వారా మనకు నష్టం జరిగితే కూడా ఆయన మాట్లాడలేదు. ఆంధ్రా ప్రభుత్వం 36 టీఎంసీల నీటిని ఆపితే మటంపల్లి వద్ద లక్ష్మి నరసింహా స్వామి ఆలయం మునిగిపోతుంది. మీకు స్వామి మీద భక్తి ఉంటే 30 టీఎంసీల కన్నా ఎక్కువ నీళ్లు స్టోర్ చేయకుండా ఆంధ్రా ప్రభుత్వాన్ని ఒప్పించాలి. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ మెయిం టెన్స్ ను పట్టించుకోవటం లేదు. దీనిపై ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు దృష్టి పెట్టాలి. రూ.1000 కోట్ల కస్టమ్ మిల్లింగ్ స్కామ్ నిందితులపై ఇప్పటికీ చర్యలు తీసుకుంటలేరు. ఊరి మధ్యలో కట్టాల్సిన కలెక్టరేట్ ను ఊరి అవతల ప్రైవేట్ వెంచర్ లో కట్టారు. పైగా అక్కడ 25 ఎకరాలను రూ. 25 లక్షలు ఇచ్చి కొన్నారు. తెలంగాణలో ఏ ప్రాజెక్ట్ లో భూమి పోయిన రైతులకు కూడా ఎకరాకు ఇంత పరిహారం ఇవ్వలేదు. జగదీష్ అన్న చాలా స్పెషల్ కాబట్టి ఆయన ఎకరాకు రూ. 25 లక్షలు ఇప్పించుకున్నారు. ఆ చుట్టుపక్కల 3 వందల ఎకరాలు వెంచర్లు వేసి అక్రమాలు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగదీష్ రెడ్డి ఫ్రెండ్స్ కనుక చర్యలు ఉండవు. కానీ తెలంగాణ ప్రజలకు ఈ విషయం తెలియాలని నేను చెబు తున్నా. జగదీష్ రెడ్డి మనుషులకు దేవుళ్లు, చెరువులు అన్న కూడా లెక్క లేదు. కర్నాల చెరువు ను కూడా ఆక్రమించారు. అలుగు పోయే దాని మీద రోడ్డు వేశారు. దీనిపై నేను గూగుల్ ఫోటోస్ తో హైడ్రాకు ఫిర్యాదు చేస్తా. చర్యలు తీసుకుంటారో లేదో అన్న దాన్ని బట్టి ఉత్తమ్, జగదీష్ రెడ్డి ల అండర్ స్టాండింగ్ తెలుస్తుంది. విజయవాడ-సూర్యాపేట హై వే వెంచర్ లో కూడా అక్రమాలు జరిగాయి. వాటిపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తా. జీవో 58, 59 ను అడ్డుపెట్టుకొని సూర్యాపేట్ లో 5 ఎకరాల భూమిని రెగ్యులరైజ్ చేసుకున్నారు. గుర్రంపోడు భూముల విషయంలో స్కామ్ జరిగినట్లు గతంలో పెద్ద వివాదం నడిచింది. కానీ ఈ ప్రభుత్వం కూడా దానిపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదో చెప్పాలి.ఎండో మెంట్ అధికా రులు కచ్చితంగా దానిపై చర్యలు తీసుకోవాలన్నారు. .

# ప్రజల కోసం జీవించేవారు.. ప్రజల హృదయాల్లో ఉంటారు

## జాతీయ నాయకుడు కే. నారాయణ

గరిడేపల్లి, మేజర్ న్యూస్:

సిపిఐ రాష్ట్ర నాయకులు పోటు ప్రసాద్ సంతాప సభలోప్రజల కోసం పనిచేసేవారు ప్రజల కోసం జీవించేవారు ప్రజల హృదయాల్లో ఎల్లప్పటికీ జీవించే ఉంటారని సిపిఐ జాతీయ నాయకులు జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ అన్నారు.ఆదివారం నాడు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో దివంగత సిపిఐ నాయకులు పోటు ప్రసాద్ స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో కమ్యూనిజశీను లేకుండా చేస్తామని మోడీ..షా ద్వయం బీరాలు పలుకుతున్నారని, కమ్యూనిజాన్ని అంతమొంధించడం అంత సులువు కాదని ఆయన అన్నారు. ఈ దేశంలోని పౌరులు అనుభవిస్తున్న అన్ని సౌకర్యాలు అలాగే ఈ దేశంలోని బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం అయ్యాయి అంటే అందుకు కారణం కమ్యూనిస్టులు అని కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాట ఫలితంగానే పాలకులు దిగివచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ...... వెనుజుల దేశం పై అమెరికా దాడి తీవ్రంగా ఖండిస్తున్నామని, అమెరికా దేశం ఒక ప్రపంచ నియంతగా ప్రవర్తిస్తుందని నిత్యం ప్రపంచంలోని ఏదో ఒక దేశంతో కయ్యాలు పెట్టుకుంటూ ప్రపంచంలో అశాంతిని నెలకొల్పుతున్నదని, ట్రంపు అనేవాడు ప్రపంచానికి కంపుగా మారాడని ప్రపంచంలోని అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు ఈ దాడులను తీవ్రంగా ఖండించాలని ఆయన అన్నారు . బహిరంగ సభకు జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ.... రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి సిపిఐ సిపిఎం ఖమ్మం జిల్లాల కార్యదర్శులు దండి సురేష్ నున్నా రాజేశ్వరరావు



మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధనుంజయ నాయుడు యల్లావుల రాములు ఉస్తెల నారాయణరెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు,ఉస్తేల సృజన, కంబాల శ్రీనివాస్, దేవరంమల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, నంద్యాల రామిరెడ్డి,సాయబెల్లి, పోటు కళావతి, పోటు చింటూ బాబు, పోటు కృష్ణబాబు, మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య, రంగాపురం గ్రామ సర్పంచ్ కట్టా కళ్యాణి గానుగబండ సర్పంచి కడియాల పద్మ,పోటు పూర్ణచంద్రరావు పున్నయ్య, చిల్లంచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం..

**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:**
క్రీడాలతో సంపూర్ణ ఆరోగ్యమని పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం 19వ వార్డు అంబేద్కర్ నగర్ గ్రౌడ్లో తగ్స్ ఆఫ్ బిఎస్ఎన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల టీం లకు శుబాకాంక్షలు తేలియజేశారు. యువకులతో పట్టణ సీఐ వెంకటయ్య క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు.రెండు నెలల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ వస్తుందన్నారు.యువత చెడు అలవాట్లకు బారిన పడకుండా క్రీడలు ఆడడంతో శారీరకంగా మానసికంగా ధృడపడికానిస్టేబుల్ ఉద్యోగాలు పొందాలని తెలిపారు. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయినవారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు.ఈ టోర్నమెంట్లో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిగాల ఉపేందర్ గౌడ్ ఆర్థిక సాకారంతో మొదటి బహుమతి 20,000, రెండవ బహుమతి 15,000,మూడవ బహుమతి 10,000 రూపాయల నగదు బహుమతులను ప్రకటించారు.ఈ టోర్నమెంట్



04వ తేదీ నుండి13వ తేదీ వరకు జరగనుంది. బహుమతులు చివరి రోజున అందించబడతాయి.ఈ కార్యక్రమంలో మాడుగుల నవీన్, అంగిడి ఉపేందర్,ఎర్ర మాధవరెడ్డి, పుల్లయ్య, థక్స్ ఆఫ్ బి ఎస్ ఎన్ యూత్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రవితేజ, నవీన్, శాంతి వర్ధన్, ఖదీర్, భార్గవ్, మనీ, రాహుల్, రాజు, రాజేష్, దీక్షత్, భారత్, నితిన్, అరుణ్, శరత్, రణధీర్ పాల్గొన్నారు.

## రోడ్డుకి ఇరువైపుల చెట్ల తొలగింపు



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:** చామ్లెడ్ గ్రామ సర్పంచ్ గుండెబోయిన శారద కిరణ్ కుమార్ ఆదివారం రోజున కట్టవారిగూడెం స్టేజి నుండి చామ్లెడ్ గ్రామ చివర వరకు . గ్రామనికి వెళ్లే వారికి మరియు వేరే ఊరికి వెళ్లే వాహనదా రులు చాలాకాలంగా ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి, మెయిన్ రోడ్డు వెంబడి ఉన్న ఇరువైపు ఉన్న చెట్లని తొలగించారు. ఈ చెట్లను తొలగించడం వలన ఎదురు ఎదురుగా వస్తున్న వాహనాలకు సైడ్ ఇవ్వడానికి, ఎవరి దారిన వారు వెళ్లడానికి అనుగుణంగా ఉంది అని ప్రజలు తెలియజేశారు.సర్పంచ్ గుండెబోయిన శారద కిరణ్ కుమార్ గ్రామ అభివృద్ధి దిశగా మరెన్నో మంచి పనులు చేపట్టి గ్రామాన్ని తీర్చిదిద్దాలని గ్రామంలోని విధులులో ఇంటి ముందల ఉన్న రోడ్లన్నీ ఆక్రమిస్తున్నారు. గ్రామంలోని ఎవరికైనా ఏదైనా రాత్రి వేళలో జరగరాని జరిగి ఎమర్జెన్సీ అయితే వీధుల్లోకి అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి తక్షణమే గ్రామ సర్పంచ్ దృష్టిలో ఉంచుకొని రోడ్లన్నీ క్లియర్ చెయ్య మని గ్రామ ప్రజల కోరారు. కార్యక్రమంలో గుండెబోయిన వెంకన్న, బచ్చన బోయిన శంకరయ్య, బచ్చనబోయినముత్యాలు, గాదెపాక ఏడుకొండల్, ఇటికాల నరసిం హ పగడాల,యాదగిరికొంకు ఈశ్వరయ్య, పర్సనబోయిన లింగయ్య పాల్గొన్నారు.

## త్రికుటేశ్వర ఆలయానికి గ్రానైట్ అందజేత



**పెన్‌పహాడ్, మేజర్ న్యూస్:** గ్రామంలోని ప్రసిద్ధ త్రికుటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి వెంకటేష్ గౌడ్ 350 స్క్వేర్ ఫీట్ల గ్రానైట్‌ను దాతృత్వంగా అందజేశారు. ప్రత్యేకత ఏమిటంటే, స్వయంగా ఆలయా నికి విచ్చేసి, ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో ఈ గ్రానైట్‌ను ఆలయానికి అధికారికంగా అందజేశారు.ఆలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడంలో సంకరమద్ది శ్రావణ్ రెడ్డి, బూరుగు అంజయ్య చొరవ తీసుకుని కీలక పాత్ర పోషించారని గ్రామస్తులు ప్రశంసించారు.హైదరాబాద్ గణేష్ నగర్ కు చెందిన శ్రావణ్ కుమార్ రెడ్డి స్నేహితులు ఫనిష్ 10వేల రూపాయలు, నవీన్ కుమార్ రెడ్డి అయిదు వేల రూపాయలు, కొండల్ యాదవ్ 5000 రూపాయలు, సాయి రెడ్డి మరియు రాజి రెడ్డి చెరో 5000 రూపాయల చొప్పున, కోట్ల రాజు 5000 రూపాయలు, గ్రామానికి చెందిన సంకరమద్ది ఋషి కుమార్ రెడ్డి 5000 రూపాయలు, మనోజ్ రావు 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంకర మద్ది నిరంజన్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు బూరుగు అంజయ్య, శంకరమద్ది శ్రవణ్ రెడ్డి, కొండా జానకి రాములు గౌడ్, కొండ నాగయ్య, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, 8వ వార్డు మెంబర్ కందుకూరి బక్కమ్మఉవెంకటయ్య, బూరుగు భద్రయ్య, రాయి వీరయ్య, తండ కృష్ణయ్య, నంద్యాల వెంకటరెడ్డి, శంకరమద్ది నాగిరెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలి



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల పరిధిలోని తుంగతుర్తి ,అన్నారం, సంగెం గ్రామాల నుండి నూతనకల్, సూర్యాపేటకు వెళ్లే జగద్గిరిగుట్ట బస్ సర్వీసును అన్నారం సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు కలిసి ఘనంగా స్వాగతం పలికారు. బస్ డ్రైవర్, కండక్టర్ లను శాలువాతో సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ జగద్గిరిగుట్ట బస్ డిపో మేనేజర్ తో మాట్లాడి గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు బస్ సర్వీసును ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడారు . సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ బస్ సర్వీసును పునరుద్ధరిస్తున్నట్లు తెలియజేశారు ఈ వారం ఉదయం 8:30 గంటలకు మరియు సాయంత్రం నాలుగు గంటలకు అన్నారం గ్రామానికి బస్ సర్వీసు చేరుకుంటుందని తెలియజేశారు. పునరుద్ధరించిన బస్ సర్వీసును గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిత, బింగి వెంకటేశ్వర్లు, బల్లెం ప్రవీణ్ ,కడారి సుకన్య ,మరికంటి జానకమ్మ, పరాల ఉమ మరియు మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, కుంచాల వీరారెడ్డి, కడారి దేవదాసు, మట్టపల్లి వెంకట్, మరికంటి రాయుడు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల 2001 పదోతరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలనందు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి బాల్య స్మృతులను ఆనందోత్సాహతో గుర్తు చేసుకుంటూ గడిపారు నాటి ప్రధా నోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి ఉపాధ్యాయులు పి చంద్రరెడ్డి ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు ను ఘనంగా సత్కరించారు తమ ఉన్నతకి కారణమైన పాఠశాల మౌలిక వసతుల కల్పనకు తమవంతు సహకరిస్తామని తెలిపారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిహెచ్ నాగయ్య పిల్లలమర్రి నరేష్ చందమల్లసురేష్ ఇంజమూరి సైదులు చిన్న సైదులు నాగేశ్వరరావు వగ్గు రవి వీరయ్య ఎల్ రవి జి రాంబాబు జనార్ధన్ మేడి శేఖర్ బచ్చలకూరి అరుణశ్రీ శాంతి సరిత విజయనిర్మల మంగతాయారు నమస్తే తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ గాయత్రి యజ్ఞ మహోత్సవం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చిప్పలపల్లి మరియు తుమ్మల గూడెం గ్రామాలలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ హనుమాన్ గాయత్రి 28వ యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నార్కట్ పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ ప్రత్యేక పూజల లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్టు సత్తయ్య, బండ సాగర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఉండ్రాలింగారెడ్డి భాగ్యమ్మ, సర్పంచులు బండ అంజిరెడ్డి, బాత్క మణెమ్మ మహేష్ యాదవ్, ఉప సర్పంచ్లు పనస ధనం జయ శ్వేత, సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దాసరి రాజు, నరసింహా, వంగాల వెంకన్న, పడమటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఉంగరం అందజేత




**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** సూర్యాపేట పట్టణంలో స్థానిక వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పోగొట్టుకున్న బంగారు ఉంగరాన్ని పోలీసులు చాకచక్యంగా స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు. జేజే నగర్‌కు చెందిన వర్రే వెంకటేశ్వర్లు ఆదివారం ఉదయం ఆలయంలో కొబ్బరికాయ కొడుతుండగా, అతని చేతికి ఉన్న 8 గ్రాముల ఉంగరం జారి పడిపోయింది. ఈ మేరకు బాధితుడి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా పిర్యాదుపై పట్టణ ఇనస్పెక్టర్ వెంకట్ తక్షణమే స్పందించారు.హెడ్ కానిస్టే బుల్ శ్రీరాములు, కానిస్టేబుళ్లు నరేందర్, నవీన్‌లను తక్షణమే ఆలయం వద్దకు పం పించారు. సీసీ కెమెరాలను క్షణ్ణంగా పరిశీలించి ఉంగరాన్ని గుర్తించి బాధి తుడికి ఉంగరాన్ని అందజేసినట్లు సీఐ తెలిపారు. పోలీసుల వేగవంతమైన స్పం దన పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిజాయితీగా పనిచేసిన సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం బాధితుడు సిఐకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీధి దీపాలు ఏర్పాటు



**పెన్ పహాడ్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పొట్ల పహాడ్ గ్రామములో ఎస్.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకులు వీధి దీపాలు ఏర్పాటు చేసినారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు వారి గ్రామాన్ని వారి అభివృద్ధి చేసుకోవడంలో ముందున్నారు. ఎవరో వస్తారు ఎవరో చేస్తారని వాళ్ళు ఎదురు చూడకుండా వారి గ్రామంలోని సమస్యలు వారే తీర్చుకుంటున్నారు. అక్కడి యువత వివిధ గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి గ్రామంలో కొన్ని రోజుల నుండి వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నారు. షేక్ మదర్ సేన్ కుమారుడు షేక్ బాబర్,ఎడవెల్లి అనసూయమ్మ అప్పారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎడవెల్లి నరేందర్ రెడ్డి,ఎడవెల్లి సంజీవరెడ్డి జ్ఞాపకార్థం ఎడవెల్లి అఖిల్ రెడ్డి యువకులు ఎస్వీఆర్ ఫౌండేషన్ తరపున సుమారు 1,50,000 విలువగల 100 ఎల్ఈడి లైట్లు ను గ్రామంలోని నాల్గవ, ఐదవ వార్డులలోని స్తంభాలకు ఎల్ఈడి లైట్లు అమర్చారు. గ్రామంలోని సమస్యలు తీర్చడంలో యువకులు ముందుండి ఎస్వీఆర్ ఫౌండేషన్ ద్వారా గ్రామానికి సేవలు అందించినందుకు గాను గ్రామ ప్రజలు ఎస్వీఆర్ ఫౌండేషన్ ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పిల్లల రక్షణపై బలమైన పురోగతి అశ్రీత

**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** గ్రామాలలో అవగాహన కార్యక్రలలో గుర్తించిన పిల్లలకు, తల్లి దండ్రులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించటం ద్వారా ముందస్తుగా 182మంది పిల్లలను బాల్యవివాహాలు జరగకుండా రక్షంచ బడ్డారని ఆశ్రీత డైరెక్టర్ నాగరాజ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పెళ్లి సంబంధాలు కుదుర్చుకున్న15బాల్యవివాహాలు ఆగిపోయాయని, 158 మంది పిల్లలను అక్రమ రవాణా నుండి రక్షంచ గలిగామన్నారు.2025 నల్గొండ జిల్లా కి పిల్లల రక్షణ పరంగా కీలకమైన సంవత్సరం అన్నారు. ఈ సంవత్సరంలో ‹అశ్రీత›జిల్లా పరిపాలన,చట్ట అమలు సంస్థలు,సమాజ నాయకులతో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తూ మొత్తం 355పిల్లలను రక్షంచారు. వీరిలో,197మంది పిల్లలను బాల్య వివాహం నుండి రక్షంచగా, 158మందిని అక్రమ రవాణా నుండి రక్షంచబడిన మొత్తంగా అక్రమ రవాణా పిల్లలలో,26మంది బాలికలు, 132 మంది అబ్బాయిలు ఉన్నారని పేర్కొన్నారు. అశ్రీత సంస్థ దేశంలోని అతిపెద్ద పిల్లల రక్షణ నెట్‌వర్క్‌లలో ఒకటైన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో భాగస్వామి,ఇది 451 జిల్లాల్లో పిల్లల హక్కులను కాపాడటానికి, వారిపై నేరాలను నివారించడానికి పనిచేస్తున్న 250 కి పైగా ఎన్జీవో భాగస్వాములను కలిగిందని చెప్పారు. నివారణ,రక్షణ,ప్రాసిక్యూషన్ యొక్క 3పి మోడల్‌పై పనిచేస్తూ,నెట్‌వర్క్ జనవరి 2025 నుండి 1,98,628 బాల్యవివాహాలను అడ్డుకున్నామన్నారు. 55,146 మంది పిల్లలను అక్రమ రవాణా నుండి రక్షంచాం.దేశవ్యాప్తంగా రక్షంచబడిన అక్రమ రవాణాపిల్లలలో 40,830మందిబాలురు, 14,316 మంది బాలికలు,మొత్తం 42,217 పిల్లల అక్రమ రవాణా కేసులు ప్రారంభించబడ్డాయన్నారు. సమన్వ యంతో కూడిన చర్య ప్రభావం గురించి అశ్రీత డైరెక్టర్ నాగరాజ వివరించారు.పిల్లల రక్షణ పరంగా 2025 మాకు ఒక మైలురాయి సంవత్సరమని జిల్లా పరిపాలనలు,పోలీసు అధికా రులు, గ్రామ పంచాయతీలు, ఉపాధ్యాయులతో కలిసి పని చేయడంతో క్షత్రస్థాయిలో స్పష్టమైనమార్పు వచ్చిందన్నారు.మన సమాజంలో పిల్లలు అత్యం త దుర్బలంగా ఉన్నారని,వారిని రక్షంచడం చాలా కీలకం అయినప్పటికీ,ఇది మొదటి అడుగు మాత్రమేనని తెలిపారు.పేదరికం,బాల కార్మికులు,బాల్య వివాహాల చక్రాన్ని విచ్ఛిన్నంచేయాలనుకుంటే వారి పునరావాసం,వారు పాఠశాలకు తిరిగి రావడం వంటి సంక్షమ పథకాల ద్వారా బలహీన కుటుంబా లకు మద్దతు ఇవ్వడం చాలా అవసరమన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఇతర జేఆర్‌సి, భాగస్వాములతో కలిసి, ఎన్జీవో 2030 నాటికి బాల్య వివాహాలను అంతం చేయడం, పిల్లలను శ్రమ నుండి రక్షంచడం, శ్రమ, వివాహం,వ్యభిచారం కోసం అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర పిల్లల అక్రమ రవాణా కేసులను గుర్తించడం కోసం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు.ఈ నెట్‌వర్క్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌తో సహా చట్ట అమలు సంస్థలతో దగ్గరగా పనిచేస్తుందని,సకాలంలో జోక్యం చేసుకునేలా దాని బలమైన నెట్‌వర్క్ మద్దతుపై ఆధారపడుతుందని చెప్పారు.ప్రతి మతంలో



వివాహాలను నిర్వహించేది మత పెద్దలే ననే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, బాల్య వివాహం శిక్షర్హమైన నేరమని,ఏ మతం లేదా విశ్వాసం ఈ నేరాన్ని అనుమతించదని తెలియజేయడానికే దేశవ్యాప్తంగా వివిధ మతాలకు చెందిన మూడు లక్షలకు గా మత నాయకులను ఈ నెట్‌వర్క్ నియమించిందని తెలిపారు. జిల్లాలోని అనేక మతపరమైన ప్రదేశాలు తమ ప్రాంగణంలో బాల్య వివా హాలు అనుమతించబడవని ప్రకటించేపోస్టర్లను ఏర్పాటు చేశాయి, బాల్ వివాహ ముక్త్ భారత్ కింద ప్రభుత్వం వంద రోజుల ఇంటెన్సివ్ ప్రచారంలో జిల్లా యంత్రాంగంతో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తూ, వివాహాల సమ యంలో సేవలను అందించే,బాల్య వివాహాల నివారణలో కీలకమైన క్యాటరర్లు, టెంట్ సరఫరాదారులు,దర్జీలు మొదలైనవారిని ఈఎన్జీఓ సంప్రదిస్తోందని వెల్లడించారు.

## నేడు రక్తదాన శిబిరం

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** మండలంలోని రాజుపేటతండా గ్రామ పంచాయతీలో కెవిఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నేడు మహా రక్త దాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కె.వి.ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ రాజుపేట తండా సర్పంచ్ కోడాల వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆపద లో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేయాలని ఆయన కోరారు. అంతే కాకుండా రక్తదానం చేస్తే బాడీ రీసైకిల్ అవుతున్నట్లు సర్పంచ్ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాటం



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన కాటం వెంకటేశం ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను శాలువాతో సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ సర్పంచులందరూ ఐక్యతతో ఉండి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని కోరారు. ఆ సమస్యల పరిష్కారం చేసేందుకు కృషి చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘము ఉపాధ్యక్షులు జోగు సురేష్ , ప్రధాన కార్యదర్శి ఆవుల సునీత యాదయ్య, కార్యదర్శి మిర్యాల వెంకటేశం,కోశాధికారి మహిపాల్ రెడ్డి , ఎలికట్టే సర్పంచ్ సాగర్ల యాదమ్మ, బొంగోని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ, చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ ,పిట్టంపల్లి సర్పంచ్ అందే అండాలు రాములు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులు నరసింహాచార్యులకు సన్మానం



**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్:** నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం మర్యాద పూర్వకంగా కలవటానికి వెళ్ళిన మాంద్ర అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అర్చకులు బ్రహ్మ శ్రీఉత్తరపల్లి నరసింహ చార్యులకు ఎన్నో రికార్డు స్థాయిలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డు లభించింది గతంలో తేది ఆదివారం నాడు దేశ రాజధాని న్యూఢిల్లీలో ఐకానిక్ అవార్డు లభించి నందుకు అర్చకులు నరసింహచార్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసి ఘనంగాసన్మానం చేసిన్నారు. శ్రీ ఉత్తర గిరి కరుణ లక్ష్మ నరసింహ స్వామినార్ల గుట్ట పైకి ఘాట్ రోడ్డు నిర్మాణం నీల వసతి భక్తుల ఇబ్బంది లేకుండా రూమ్ వసతులు చేస్తానాన్ని ఆయనచెప్పారు. ఈ కార్యక్రమం లో మాంద్ర మాజీ సర్పంచ్ దొండ రమేష్,వార్డు నెంబర్ అలు దాసు మహేష్,మెట్టు రాములు,మెట్టు నాగరాజు,కుమ్మరి కుంట్ల రాజేష్,తరాల నవీన్, మొదలగునవారు పాల్గొన్నారు.

# యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**ఆలేరు, మేజర్ న్యూస్:** యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు.ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ప్రారంభించిన ఎస్.పిఆర్ ట్రేడర్స్ ను ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో ముందుకు వచ్చి స్వయం ఉపాధి పొందడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.నాణ్యమైన ఉత్పత్తులు వినియోగదారులకు అందిస్తే వ్యాపారం స్థిరంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఎస్.పి.ఆర్ ట్రేడర్స్ లో గృహ అవసరాలకు అవసరమైన అన్ని రకాల పెయింట్లు,పెయింటింగ్ సామగ్రి అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణంలో వినియోగదారులు నాణ్యమైన పెయింట్లను వినియోగించడం ద్వారా భవనాల ఆయుష్షు పెరుగుతుందని,అందంతో పాటు భద్రత కూడా కలుగుతుందని వివరించారు.ఇలాంటి వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, యువతకు ప్రేరణ కలుగుతుందని కమిషనర్ తెలిపారు. ప్రభు



త్వం కూడా స్వయం ఉపాధి రంగాన్ని ప్రోత్సహిస్తున్నదని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,మాజీ కౌన్సిలర్ బేతి రాములు, కోహెడ శ్రీనివాస్,గంగదారి సుధీర్ కుమార్, పంతం కృష్ణ,సూర్య కిరణ్, ప్రశాంత్,రజనీకాంత్ పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# దేవరకొండను జిల్లాగా ప్రకటించాలి

**దేవరకొండ, మేజర్ న్యూస్:** మారుమూల గిరిజన ప్రాంతమైన దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని గిరిజన సంక్షమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం నాయక్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన జిల్లాలను విభజించడంకన్నా, తీవ్ర వెనుకబాటుతనంతో ఉన్న దేవరకొండకు జిల్లా హోదా ఇవ్వడం సామాజిక న్యాయానికి నిదర్శనమవుతుందని ఆయన అన్నారు.ఆదివారం దేవరకొండలో నిర్వహించిన పత్రికా సమావేశంలో బాబురాం నాయక్ మాట్లాడుతూ, దేవరకొండ ప్రాంతం చారిత్రకంగా, భౌగోళికంగా, సాంస్కృతికంగా అత్యంత ప్రాధాన్యం కలిగినదైనా, ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ఇప్పటికీ ఈ ప్రాంతానికి పూర్తిగా చేరలేదని విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల లేమి, ప్రభుత్వ వైద్య సదుపాయాల బలహీనత, ఆడపిల్లల విద్య మరియు భద్రత సమస్యలు, గిరిజన గ్రామాల్లో త్రాగునీరు, రవాణా, ఉపాధి, నివాస వసతుల కొరత తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా స్థాయి కార్యాలయాలు లేకపోవడం వల్ల ప్రజలు చిన్న పనులకైనా దూర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు.ప్రస్తుతం దేవరకొండ నుంచి జిల్లా కేంద్రం నల్లగొండకు వెళ్లాలంటే సుమారు 160 కిలోమీటర్లు, డిండి మండలం ప్రజలు సుమారు 130



కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని బాబురాం నాయక్ వివరించారు. తమ డిమాండ్‌ను న్యాయబద్ధంగాధించు కుంటామనిస్పష్టం చేశారు.

## గ్రామ పాలన అధికారుల మండల కమిటీ ఎన్నిక



**చింతపల్లి మేజర్ న్యూస్:** చింతపల్లి మండల గ్రామ పాలన అధికారుల మండల కమిటీని తహిసిల్దార్ ఆఫీస్ లో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా యరజాల .భాస్కర్, ఉపాధ్యక్షులుగా బి. పుల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి. అమీర్, కోశాధికారిగా చింతపల్లి. నాగయ్య అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు., ఇట్టి కార్యవర్గాన్ని మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు మండల గ్రామ పరిపాలన అధికారులు తెలిపారు. 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ విజయలక్ష్మ ,డిప్యూటీ తహసిల్దార్ .హర్షద్ .మహమూద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ,కార్యాల సిబ్బంది పలువురు నూతన కమిటీ శుభాకాంక్షలు తెలిపారు.

# కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా

**మునుగోడు,మేజర్ న్యూస్:** కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారంమండల కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తున్న 11వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని క్యాంపు కార్యాలయం ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు.కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టామన్నారు. జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నిర్విరామంగా నియోజకవర్గంలో కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు



భీమనపల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,,యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు బొల్లం రమేష్, దాసరి గోవర్ధన్, అద్దంకి రామలింగయ్య,కొండ శ్రీను, పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, పగిడిమర్రి కవిత నరసింహ చారి,కదిరే లింగయ్య, ఏర్పుల మోహన్ బాబు, చీమల రాజు యాదవ్ మాలుగు శ్రీను,జీడిమడ్ల నిర్మల దశరథ,జాల జంగయ్య యాదవ్,జీడిమడ్ల సైదులు,రావుల స్వప్న రమేష్, కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు, తీర్పారి అంజనేయులు,ఉప సర్పంచ్ లు వెదిరే విజేందర్ రెడ్డి, షేక్ జానీ పాషా,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరిస్తేనే బంకులో పెట్రోల్



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** ఈనెల ఏడో తారీఖు నుండి పెట్రోల్ బంకులలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ఉంటేనే పెట్రోల్ పోయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి మండలంలో ఉన్న పెట్రోల్ బంకుల యాజమాన్యాలకు సూచించారు. ఆదివారం వారితో మాట్లాడి పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరుగుతున్నాయని దానికి అడ్డుకట్ట వేయాలన్నారు. మండల ప్రజలందరూ తమ ఇంటి నుండి టూవీలర్ మీద బయటకు వెళ్లే సమయంలో, రైతులు పొలం దగ్గరికి వెళ్ళే సమయంలో కూడా తప్పక హెల్మెట్ ధరించి చిన్నచిన్న ప్రమాదాల్లో తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆలేరు,మేజర్ న్యూస్:** 25 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా సందడి చేశారు.ఆదివారం ఆలేరు మండలం శారాజుపేట లోని భువన వెంచర్స్ వద్ద శారాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.శారాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000ఉ01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.చదువుకున్న రోజుల్లోని అనుభవాలు,స్నేహబంధాలు,పాఠశాల జీవితం గురించి పరస్పరం చర్చించుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.గురువుల కృషి వల్లే తాము ఈ స్థాయికి చేరుకున్నామని విద్యార్థులు తెలిపారు.ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పురోగతిని చూసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రాములు,రాజు పాల్గొనగా,విద్యార్థుల తరపున చిలుకు స్వామి, శ్రీధర్,మహేందర్,చిలుకు నాగరాజు,నరసింహస్వామి, దూడల వెంకటేష్,కిరణ్,భువనేశ్వరి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ద్వారా స్నేహబంధాలు మరింత బలపడతాయని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** అవసరాల పేరుతో చెట్లను ఎదీయోచ్చుగా నరికి వేయడంతోనే అనర్థాలకు ప్రకృతి హేతువుగా మారుతుంది. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఉంటుందని మొక్కల ప్రాధాన్యం గుర్తించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మందోళ్లగూడెం గ్రామ సర్పంచ్ తంగెళ్ల వెంకటేష్ పేర్కొన్నారు. మండలపరిధి మందోళ్లగూడెం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని రోడ్డు వెంట ఆయన మొక్కలు నాటారు. సింగరాయ చెరువులోని అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలను శుభ్రం చేయిం చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మచ్చగిరి,గ్రామ వార్డు సభ్యులు యాట వెంకటేశం,భవాని రామకృష్ణ, నెట్టు అంజయ్య,మానే రవికు మార్, మాజీ సర్పంచులు నెట్టు యాదయ్య యాట యోగానందం, బక్క శంక రయ్య, నాయకులు ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి,అంజిరెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి,జగదీష్, శేఖర్‌రెడ్డి,కాటం లింగస్వామి, నరేష్‌శంకరయ్య పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం..కమనీయం

**నార్కట్‌పల్లి,మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం షాపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింప స్వామి కళ్యాణాన్ని శని వారం వేద పండితులు శ్రీ కారంపూడి నరసింహ చార్యులు, రాకేష్ చార్యులు ఆధ్వర్యం లో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్స వానికి తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం ఇచ్చారు. కళ్యాణం మీద కూర్చున్న భక్తులకు శాలు వాతో సన్మానించారు. భక్తులు తిలకించడానికి ఎల్ఈడి స్క్రీన్లు, ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఏర్పుల మంజుల స్వామి దంపతులు, ఉప సర్పంచ్ గోలి సాగర్ రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాట్లపై శ్రద్ధ చూపారు. కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నార్కెట్ పల్లి నూతన సర్పంచ్ జేరుబోతుల భరత్ గౌడ్, నార్కట్ పల్లి ఎంపీడీవో ఉమేష్. ఎం పి ఓ సురేష్. హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం వీరికి వేద పండితు ల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామి గౌడ్, కర్నాటి ఉపేందర్, దేవునిరి కార్తిక్ స్వప్న, పరమేష్ ముదిరాజ్, నరేష్, కన్నెబోయిన రామలింగయ్య, మాగీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ బంక్ యజమానులకు అవగాహన సదస్సు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలంలోని చింతపల్లి పోలీస్ స్టేషన్లో జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా పెట్రోల్ బంక్ యజమానులకు , మేనేజర్లకు దేవరకొండ డి.ఎస్.పి .శ్రీనివాసులు నో హెల్మెట్–నో పెట్రోల్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా సాగర్ హైవే పై గోడకొండ్ల రిజర్వాయర్ వద్ద చింతపల్లి పోలీస్ ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి .శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. చింతపల్లి ఎస్సై ముత్యాల. రామమూర్తి, పోలీస్ సిబ్బంది రాంబాబు ,శ్రీనివాసులు ఉన్నారు.

## హెల్మెట్ లేకుంటే పెట్రోల్ లేదు



**దేవరకొండ, మేజర్ న్యూస్:** జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం దేవరకొండ పట్టణంలోని పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్న యాజమాన్యాలతో సీఐ వెంకటరెడ్డి సమావేశం నిర్వహించి పెట్రోల్ బంకుల్లోకి పెట్రోల్ కు వచ్చే వాహనదారులకు పెట్రోల్ బంక్ నిర్వాహకులు హెల్మెట్ ధరించకపోతే పెట్రోలు లేదని వాహనదారులకు పెట్రోల్ పోయొద్దని సూచించారు అదేవిధంగా జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వాహనదారులు అతివేగం, అజాగ్రత్త వల్ల,ప్రాణాలు పోకుండా కాపాడేందుకు కఠిన నిర్ణయం తీసుకున్నామని ప్రతి వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సీఐ వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

## 100మందికి అన్నదానం

**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్:**



నార్కెట్ పల్లి,నైబాయ్ వాస్తవ్యులు పైళ్ళ సుజాత కుమారుడు పైళ్ళ వినయ్ కుమార్ రెడ్డి పుట్టినరోజున సందర్బంగా నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు బిక్షటన చేసేవారికి 100మందికి అన్నదానం చేయడం జరిగింది. వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రతి ముఖ్యకర్యం లో నిరుపేలకూ మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా నిజమైన అర్హులైన పేదల ఆకలి తీర్చటం జరుగుతుంది, నా పుట్టినరోజున ఇంతమంది ఆకలికీ మేలు చేయటం లక్షలు సంపాదించన ఈ సంతోషం దొరకదు. నా పుట్టినరోజు పేరుమీద నిరుపేదల ఆకలి తీర్చాలి అనుకున్నాం.మరియు వటిమర్తి సాయిబాబా గుడి దగ్గర ప్రత్యేక పూజలు జరిపించాం,ఈ కార్యక్రమంలో తమ్ముడు పైళ్ళ రాజేందర్ రెడ్డి,సునిల్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,ధర్మేంద్ర రెడ్డి,స్నేహితుడు నరేష్ పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** నేటి యువతకు ఉపాధ్యాయులకు తొలితరం మహిళ ఉపాధ్యాయుల కీర్తి గడించిన సావిత్రిబాయి పూలే జీవితమే ఆదర్శమని మందోళ్లగూడెం గ్రామ సర్పంచ్ తంగెళ్ల వెంకటేష్ అన్నారు. మండల పరిధి మందోళ్లగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. మహిళా చదువు తన ఇంటికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మచ్చగిరి,గ్రామ వార్డు సభ్యులు యాట వెంకటేశం, భవాని రామకృష్ణ, నెట్టు అంజయ్య,మానే రవికుమార్, మాజీ సర్పంచులు నెట్టు యాదయ్య యాట యోగానందం, బక్క శంకరయ్య, నాయకులు ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి,జగదీష్, శేఖర్ రెడ్డి, కాటం లింగస్వామి, కాటం నరేష్ శంకరయ్య పాల్గొన్నారు.

# కోదాడలో కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం..





## కర్ల రాజేష్ కుటుంబానికి పరామర్శ.

**కోదాడ, మేజర్ న్యూస్:** మేధావులతో సమాలోచన, ప్రజల తో మమేకం అనే అంశాలతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి జనం బాట ఆదివారం కోదాడకు చేరింది. కొమరబండ బైపాస్ రోడ్డు వద్ద కవితకు జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడనుండి ఖమ్మం క్రాస్ రోడ్డుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జన జాగృతి రాష్ట్ర కార్యదర్శి , జిల్లా ఇంచార్జీ కందుల మధు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో గిరిజన మహిళలు వేషధారణలో బతుకమ్మలతో ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్ నుండి రంగా థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. రహదారి వెంట సెల్ఫీలు కరచాలనికి మహిళలు ,అభిమానులు ఉత్సాహం చూపించారు.కొద్ది దూరం ర్యాలీ లో నడిచిన ఆమె అనంతరం తన కారులో కూర్చొని జనానికి అభివాదం చేస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు.కేసీఆర్ బిడ్డ అంటూ కవిత ను చూసేందుకు జనం ఎగబడ్డారు. పర్యటన ఆలస్యం కావడంతో కవిత ప్రసంగించకుండానే వెళ్ళిపోయారు.

**కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన కవిత...**

పోలీస్ కస్టడీ లో మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ తల్లి నీ కుటుంబ సభ్యులను కల్వకుంట్ల కవిత వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. రాజేష్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఒక దళిత యువకుడు పోలీస్ కస్టడీలో మృతిచెందితే స్థానిక ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యే, జిల్లా మంత్రి స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తెలంగాణ జాగృతి మద్దతుగా ఉంటుందని అన్నారు.

# పురపాలిక ఎన్నికల్లో సిపి(ఐ)ఎం అభ్యర్థులను గెలిపించండి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పురపాలిక ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపి(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పేర్కొన్నారు.ఆదివారం పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన సిపిఐఎం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వెలికి తీసి సమస్యల సాధనకై పోరాటం చేసే కమ్యూనిస్టులను ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాలు, పురపాలికలు అభివృద్ధికై నిస్వార్థ సేవ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు దేనికి బానిస కాకుండా ఆలోచించి ఓటు వేయాలని కోరారు.సమావేశంలో సిపిఐఎం పుర కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్, సీనియర్ నాయకుడు బండారు నరసింహ, జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి పాషా, అవ్వారి రామేశ్వరి, గోపనగోని లక్ష్మణ్, దండ అరుణ్ కుమార్, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్,ఎండి ఖయ్యూం బొడ్డు అంజిరెడ్డి, గుణమోని ఐలయ్య, బొడ్డు రాజు, తూర్పునూరి మల్లేష్, జంగయ్య, స్వామి, కనకయ్య, రాములు,పాండు తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతమైన వార్తలతో సామాజిక అభివృద్ధికి దోహదపడేది సూర్య దినపత్రిక

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ



**మునుగోడు,మేజర్ న్యూస్:**

నిష్పక్షపాతమైన వార్తలతో సామాజిక అభివృద్ధికి దోహదపడేది సూర్య తెలుగు దినపత్రిక అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను,ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సూర్య దినపత్రిక ప్రజాపక్షంగా నిలబడి, ప్రతి నిత్యం వినూత్నమైన వార్తలను వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు. నూతన సంవత్సరంలో కూడా పత్రిక మరింత ప్రజాదరణ పొందుతూ, విలువైన జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం సూర్య దినపత్రిక యాజమాన్యానికి, సంపాదక బృందానికి ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నిజాయితీతో కూడిన వార్తలతో తీసుకువస్తున్నందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్,మునుగోడు సూర్య దినపత్రిక ప్రతినిధి కుంభం ఇంద్రసేనారెడ్డి,వివిధ గ్రామాల నూతన సర్పంచులు బొల్లం రమేష్, కదిరే లింగయ్య, నామని జగన్నాథం, ముప్ప రవీందర్ రెడ్డి,కన్నెబోయిన శంకర్ యాదవ్,వంగూరి అశోక్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**చివ్వేంల, మేజర్ న్యూస్:** యాదవులంత ఐక్యమత్యంగా ముందుకు సాగాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. యాదవ్ సంఘం తో పాటు ఉద్యోగ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ని మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం దురాజ్ పల్లి పెద్దగట్టు పై యాదవ్ ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకట్టు అభివృద్ధికై ఎంత కృషి చేశామని ఇంకా మరింత అభివృద్ధి చెందాలని యాదవులు తమ పిల్లలను ఉన్నత విద్య చదివించి ఉన్నత స్థితిలో ఉంచాలని,సమాజానికి మంచి పేరు తేవాలని కోరారు మరియు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు మట్టపల్లి రామ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు యాదవ్, కోశాధికారి వీరబోయిన వెంకటేశ్వర్లు యాదవ్,తండు శ్రీనివాస్ యాదవ్, పెద్ద గట్టు చైర్మన్ పోలేబోయి నర్సయ్య యాదవ్,వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్, మర్యాద సైదులు యాదవ్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ యాదవ్, రవి, పచ్చిపాల శ్రీనివాస్,జటంగి వీరస్వామి, వల్లపురమేష్ పాల్గొన్నారు.

## గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు..



నూతనకల్,మేజర్ న్యూస్: నూతనకల్ గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఆదివారం గ్రామంలోని ప్రధాన వీధులలో తన సొంత ఖర్చుల నుండి నూతన వీధిలైట్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావడంతోపాటు గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పుల వీరస్వామి యాదవ్, బండి అనిల్, కారోబార్ శంబయ్య, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన బంగారు ఆభరణాలు అప్పగింత




**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** పట్టణంలోని జై జై నగర్ కు చెందిన వర్రె వెంకటేశ్వర్లు. శ్రీ వెంకటేశ్వర దేవస్థానం దర్శనానికి వచ్చి ,కొబ్బరికాయ కొడుతుండగా, 0.8 గ్రాముల బంగారం పడిపోయింది. దొరకక పట్టణ పోలీస్ స్టేషన్లో , ఫిర్యాదు చేయగా ఎస్సై ఎ వెంకట్ .వెంటనే స్పందించి. హెడ్ కానిస్టేబుల్ వి. శ్రీరాములు , కానిస్టేబుల్ నరేందర్, నవీన్, లును పంపించగా దేవస్థానం సీసీ కెమెరాలు పరిశీలించి చూడగా అక్కడే ఉంగరం దొరికింది. అట్టిఉంగరమును ఫిర్యాదుకి అప్పగించడమైనది . ఇన్స్పెక్టర్ వెంకట్. హెడ్ కానిస్టేబుళ్లు శ్రీరాములును,నరేందర్ ,నవీన్లను అభినందించడమైనది.

## కేలేపు వెంకటేష్‌కు నివాళులు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రశాంత్ నగర్ లో ఆదివారం రోజు ఇటీవల మరణించిన కెలేపు వెంకటేష్ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ ఆవుల సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులు అందుకున్న బాధితులకు అండగా ఉంటా



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పెద్ద చెరువు ను ఆక్రమించుకున్నారని వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు 372 మందికి నోటీసులు అందుకున్న బాధితులకు అండగా ఉంటామని అవసరమైతే వారి తరఫున కోర్టు కూడా వెళ్తామని మాజీ ఎమ్మెల్యే గొల్ల మల్ల మల్ల యాదవ్ అన్నారు. నోటీసులు అందుకున్న ఇలా యజమానులను బాధితులను ఆదివారం పరామర్శించి ధైర్యం చెప్పారు. నోటీసులు జారీ అయిన 372 మందిలో 200 మంది దారిద్ర రేఖ దిగువ బాగాన ఉండి కూలీ నాలి చేసుకొనే నిరుపేదలు ఉన్నారని అన్నారు. 50 సంవత్సరాల నుండి ఇక్కడే జీవిస్తున్నామని 40 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొని పొట్ట కూటి కోసం కూలికెళ్తూ బతుకుతుంటే ఈ మాయదారి నోటీసులతో కంటిమీద కునుకు లేదని తమ గోడును వెళ్లబోసుకున్నారు.. వేల గజాల ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని మా మీద ఈ జులుం ఏమిటని కన్నీటి పర్యంతరమయ్యారు.. మమ్మల్ని చంపిన తర్వాతే మా ఇల్లు కూలగొట్టాలని మాజీ ఎమ్మెల్యే ఎదుట స్పష్టం చేశారు.. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీ పక్షన న్యాయ, ప్రత్యక్షపోరాటం చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు.. బాధితులు ఆక్రమణదారులైతే ఇళ్ల నిర్మాణానికిఅనుమతులు ఎలా ఇచ్చారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు.. ఇంటి పన్ను నీటి పన్ను కరెంటుబిల్లులు చెల్లిస్తున్నప్పుడు ఈ విషయం ఎందుకు గుర్తుకు రాలేదని అసహనం వ్యక్తం చేశారు.. కోర్టు నోటీసుల పేరుతో రెవెన్యూ మున్సిపల్ అధికారులు బాధితులను భయభ్రాంతులను చేయటం సమంజసం కాదన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులే బాధితుల పక్షన నోటీసులకు సమాధానం చెప్పాలన్నారు.ఓ పక్క కోదాడ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు లంచాలకు అలవాటు పడి ప్రభుత్వ స్థలాలను ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని అపార్ట్మెంట్లు కట్టుకున్న దురాక్రమణదారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని,పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా నిరుపేదలను ఆక్రమణదారులు అనటం శోచనీయమన్నారు. మరొక్క సారి బాధితులను ఇబ్బంది పెడితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఆయన వెంట టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ మాజీ కౌన్సిలర్ చింతల నాగేశ్వరరావు ముఖ్య నాయకులు ఉన్నారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కోదాడ, మేజర్ న్యూస్:** స్వర్ణ భారతి ట్రస్ట్ పేదలకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని వాసవిభవన్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి చూపు సరిగా లేక బాధపడే వారికి ఈ వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పేదలకు ఉపయోగపడే విధంగా మరెన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. కాగా ఈ శిబిరంలో 285 మంది కంటి పరీక్షలు చేసుకోగా ఆపరేషన్లు అవసరమైన 75 మందికి లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చారు గుండ్ల ప్రవీణ, రాజశేఖర్, కోశాధికారి చెన్నకేశవరావు, యాదా శ్రీనివాసరావు,సుధాకర్, శ్రీనివాసరావు, హనుమంతరావు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో సత్తా చాటాలి




**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** రానున్న మున్సిపల్ ఎలక్షన్లలో బిజెపి పార్టీ సత్తా చాటాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి అన్నారు .ఆదివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోభారతీయ జనతా పార్టీ పోచంపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు డబ్బికార్ సాహెష్ అధ్యక్షతన పట్టణ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు పట్టణ ఇన్చార్జ్ దాసరి మల్లేశం ,జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోచంపల్లి పట్టణంలో అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటాలని పిలుపునిచ్చారు .భారత ప్రధాని నరేంద్ర మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షమ పథకాలు వివరించి ఇంటింటికి బిజెపి కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివ కుమార్ ,అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ ,జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం ,మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి ,చెరుకు వెంకటేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఏల శ్రీనివాస్ , ప్రభాకర్,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి




**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** సిపిఐ శతజయంతి ఉత్సవాల ఈనెల 18న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి 10 ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందని తెలిపారు. ప్రజల పక్షన ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. సిపిఐ శత జయంతి ఉత్సవాలను కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో పుర కమిటీ సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, బత్తుల సుధాకర్ రెండే నరసింహ టంగుటూరి రాములు దాసరి అంజయ్య నీల బిక్షపతి రోషన్ గారి అంజయ్య కడవేరు కౌసల్య, కుంటి పాపయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని డిస్టబ్ చేస్తే ఊరుకునేది లేదు

మునుగోడు,మేజర్ న్యూస్:



మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేని చలమల్ల కృష్ణారెడ్డి పార్టీ చేరికలంటూ కాంగ్రెస్ పార్టీని డిస్టర్బ్ చేస్తే ఊరుకునేది లేదని మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు.చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని కాంగ్రెస్ పార్టీకి చలమల కృష్ణారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని గతంలో యాదాద్రి, నల్గొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తేల్చి చెప్పారని గుర్తు చేశారు. మునుగోడు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీలో చేరికలు అంటూ చెలమల కృష్ణారెడ్డి హుషారు చేస్తే భవిష్యత్తులో మునుగోడులో తిరుగనియ్యమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాల వెంకన్న యాదవ్, పాల్వాయి చెన్నారెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొంగ రామచంద్రం మృతి బాధాకరం .

చింతపల్లి, మేజర్ న్యూస్:



చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన కొంగ. రామచంద్రం మృతి బాధాకరం అని గ్రామ సర్పంచ్ ఉలుపాల. స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం రామచంద్రం ధశదిన కార్యక్రమం సందర్భంగా 25 కిలోల బియ్యం ,5 వేల రూపాయలు ఉలుపాల. శేఖర్ రెడ్డి,వార్డు మెంబర్ మాధగోని. కృష్ణ గౌడ్ 25 కిలోల బియ్యం ఆర్థిక సహాయం.అందించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి .రమణారావు, వార్డు సభ్యులు బొడ్డు. పార్వతమ్మ,మాదగోని .కృష్ణ గౌడ్,రెడ్డి పద్మ ,పరమేష్,మిత్ర పక్షల నాయకులు ఉలుపాల. పురుషోత్తం రెడ్డి,సిమర్ల .శ్రీను యాదవ్ తదితరులున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే.. ఆరోగ్యకరమైన జీవనం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని పెద్దకొండూరు గ్రామ సర్పంచ్ గుండెబోయిన శిరీష-ఇస్తారీ యాదవ్ అన్నారు. మండల పరిధి పెద్దకొండూరు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య వారోఉత్సవాలలో భాగంగా గ్రామంలోని విధులను శ్రమదానం చేసి చెత్త చెదారం శుభ్రపరిచారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం,వార్డు సభ్యులు సంజీవ రమేష్,మాజీ ఉపసర్పంచ్ జక్కిడి జయమ్మ అంజిరెడ్డి, మర్యాల వెంకటేశం,గుండెబోయిన మల్లయ్య యాదవ్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకొండ డిఎస్పి ని కలిసిన సర్పంచ్




**చింతపల్లి, మేజర్ న్యూస్:** దేవరకొండ డిఎస్పీ.శ్రీనివాసరావు ని మర్యాద పూర్వకంగా కలిసినట్లు గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని .వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి ని శాలువా కప్పి సన్మానించారు. సీనియర్ నాయకులు వుప్పల.రమేష్ , కాశగోని .యాదయ్య, అంకం .శ్రీను, అంకం ప్రవీణ్, అశోక్ ,మదార్ , శేఖర్ తదితరులు ఉన్నారు.

# కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపికలో మంత్రిదే తుది నిర్ణయం

## అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేసిన సహకరించాలి
## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్

నల్లగొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల ఖరారులో రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిదే తుది నిర్ణయమని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు,అన్ని వార్డుల బూత్ ఇన్చార్జీలు,ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ల టికెట్ కేటాయింపు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిదే తుది నిర్ణయమన్నారు. మంత్రి నిర్ణయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని అన్నారు.వార్డు కౌన్సిలర్ల పార్టీ టికెట్ కేటాయింపుకు సంబంధించి ఇప్పటివరకు ఎవ్వరికీ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఎవరికి వచ్చిన పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు.నల్గొండ పట్టణంలో 48 వార్డులు ఉండగా రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించిన తర్వాత గెలుపొందే వారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి నాయకత్వంలో వార్డు కౌన్సిలర్ల అభ్యర్థులను ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే రిజర్వేషన్ ఖరారు అయినట్లు, సీట్లు కేటాయించినట్లు సోషల్ మీడియాలో కొందరు తప్పుడు పోస్టులు పెడుతూ అయోమయానికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు.వీటిని పార్టీ శ్రేణులు ఎవరు నమ్మవద్దు సూచించారు.పట్టణంలోని ప్రతి వార్డులో మంత్రి కోమటిరెడ్డి గారికి సంబంధించి సోషల్ మీడియా గ్రూపు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలు,పార్టీ కార్యక్రమాలనువివరించాలన్నారు. సోషల్



మీడియాలో వ్యక్తిగత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వొద్దని సూచించారు. నల్గొండ పట్టణంలో అన్ని వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరిగేటప్పుడు ప్రజలకు కొంత ఇబ్బందులు తలెత్తుతాయని, వీటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఉందన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల ఓటర్ల జాబితాలో వార్డుల ఓటర్లు ఇతర వార్డులో, ఇతర వార్డుల ఓటర్ల జాబితా మనవార్డులలో పడినప్పుడు వీటన్నింటినీ మున్సిపాలిటీ అధికా రుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఓటర్ల జాబితా పై మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సవరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలకు సంబంధించి ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, బూత్ ఇన్చార్జీలు, ముఖ్య నాయకులు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,పలువురు మాజీ కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జీలు, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ద్వారస్థాపన కార్యక్రమం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి పెద్దకొండూరు గ్రామంలోని కాకతీయుల కాలం నాటి శ్రీ వరదరాజుల దేవస్థాన పునర్ నిర్మాణ దేవాలయ మునకు గర్భాలయ అంతరాలయ ఉపాలయములకు ద్వారం నిలబెట్టుట కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ జక్కిడి కొండల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గుండెబోయిన శిరీష-ఇస్తారీ యాదవ్, గ్రామపంచాయతీ పాలకవర్గం, మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నోముల గ్రామ సర్పంచ్ కు ఘన సన్మానం.



**చింతపల్లి, మేజర్ న్యూస్:** నోముల గ్రామ సర్పంచ్ పొట్టబత్తుల. జయమ్మ వెంకటేశం కి గోడుకొండ్ల గ్రామంలో వారి కుమారుడు ఆపిల్ హాస్పిటల్ డాక్టర్. విజయకుమార్ నివాసంలో గోడుకొండ్ల సర్పంచ్ వెంకటయ్య , బిఆర్ఎస్ జిల్లా నాయకులు పోలపల్లి .నరేష్ సన్మానించడం జరిగింది. హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాలకూర .సాయి ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికలవేళ కాంగ్రెస్ కు బిగ్ షాక్

## 47 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎంఎ అలీం రాజీనామా
## నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**మున్సిపల్ ఎన్నికలవేళ అధికార కాంగ్రెస్ పార్టీకి మిర్యాలగూడలో బిగ్ షాక్ తగిలినట్టయింది. మిర్యాల గూడ పట్టణ 47 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎంఎఅలీం కాంగ్రెస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ఆదివారం తన అనుచరులు 200 మందితో కలిసి నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భం గా భారత రాష్ట్ర సమితిలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలని లోని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 47 వ వార్డు పరిధిలోని ఇస్లాంపురం,డాక్టర్స్ కాలని, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎంఎ రుక్సానా-అలీం దంపతులు తన అనుచరులు కాంగ్రెస్ పార్టికి చెందిన 200 మందితో కార్యకర్తలతో కలిసి వచ్చి గులాబీ గూటికి చేరి బి ఆర్ఎస్ తీర్థంపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ అమలకు సాధ్యం కానీ 420 హామీలను ఇచ్చి అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నిలువున మోసం చేసిందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టణ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులుఎడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున, ఎండి.మగ్దుం పాషా, ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మాజీద్ , పెద్ది శ్రీనివాస్ గౌడ్, జిడిఆర్ జాని,ఎండి. ఆసిం, ఎండి.షోయబ్, ఇమ్రాన్,మొయిద్,మునీర్, నల్లగంతుల నాగభూషణంతో పాటుపార్టీలో చేరినఎంఎ.గఫార్, ఎస్డి.సైదా,వెంకన్న,రఫీ బాబా, హాజీ బాబా,అమాన్, రియాన్, సయిల్, జస్సు,జావీద్,జద్దు,షేక్ జావీద్, జాని, గంటా సైదులు, మైనారిటీ మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



**రాజపేట,మేజర్ న్యూస్:** మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో డబుల్ రోడ్డు వెంట అసంపూర్తిగా ఉన్న1.6కిమి సైడ్ డ్రెయిన్ నిర్మాణం, శివాలయం పునర్నిర్మాణం, వివిధ కుల సంఘాల భవనాలు, రఘునాధపురం నుండి గౌరాయపల్లి బీటీ రోడ్డు రెన్యువల్, నిరుపయోగంగా ఉన్న ఎస్సీ హాస్టలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని,సీసీ రోడ్లు, లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి రెండు ట్రాన్స్ పార్మార్లు, విద్యుత్ దీపాలు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే త్వరలో నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. అనంతరం రఘునాథపురం నుండి వీర రెడ్డి పల్లి వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డుకు నిర్మాణం పనులకు నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యేకు రఘునాథపురం గ్రామ ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్,వార్డు సభ్యులు లక్ష్మ, రాధ,కె.ప్రశాంత్,బల్ల హరీష్, శ్రావణి,వి.మధు, ఎ.మల్లేశం,డొంకెన శైలజ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జానయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**మండలంలోని పొనుగోడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన చిలక జానయ్య కుటుంబానికి మాజీ ఎంపీపీ కటకం రమేష్ 5 వేల రూపాయలు ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు. జానయ్య కుమారుడు సంజయ్ ఉన్నత విద్య కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందజేశారు.విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోబత్తిని గురుస్వామి నేలపట్ల వెంకటేశ్వర్లు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంబావిలో పారిశుద్ధ్య వారోత్సవాలు



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**మండల పరిధి ఎల్లంబావి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య వారోఉత్సవాలలో భాగంగా ప్రజాప్రతినిధులు కలిసి శ్రమదానం, నిటీ తోట్లలో ఉన్న నీటిని శుభ్రం చేశారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంజి వనజ-కృష్ణ, ఉపసర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డి వార్డు సభ్యులు భుజంగం, వనం రాఘవేంద్ర, సంధ్య, కావ్య, శ్రీశైలం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.